# ప్రయాణం

పాలడుగు వెంకటేశ్వరరావు



మిస్టర్ కే. ఎన్. ఎస్. సీ. బోస్ బేగం పేట ఏరోడ్రోమ్‌లో ప్లేన్ దిగగానే, పాతికమంది ఖరీదయిన మనుషులు పూలదండల్తో స్వాగతం చెప్పి, ఇంపోర్టెడ్ కారులో, హోటల్ బంజారాకి తీసుకు వెళ్ళారు. కారులో హోటల్‌కి వెళ్తూనే, తనతోపాటు కూర్చున్న ముగ్గురు పెద్దమనుషుల్తో బిజినెస్‌కి సంబంధించిన కొన్ని ముఖ్యమయిన విషయాలు చర్చించి, నిర్ణయాలు చేసిపారేశాడు, బోస్. హోటల్‌రూం లోకి అడుగు పెడ్తూనే, అతనికోసం ఒక అరడజను టెలిగ్రాముల్తో స్టెనోని వెంటపెట్టుకుని ఎదురు చూస్తున్న ఏరియా మేనేజరు గ్రీట్ చేశాడు. ఒక పది నిముషాలపాటు అతన్తో కొన్ని ముఖ్యమయిన విషయాలు చర్చించి, స్టెనోకి డిక్టేషన్లిచ్చి వాళ్ళని పంపించి, బాత్‌రూం లోకి వెళ్ళి, షవర్ తీసుకున్నాడు. ఆ అయిదు నిముషాల వ్యవధిలోనే అతడు మూడు ఎస్. టీ. డీ. కాల్స్‌కి అటెండవవలసి వచ్చింది. డ్రెస్ చేసుకుని పొగలు గ్రక్కుతూవున్న కాఫీని సిప్ చేస్తూవుండగానే కాలింగ్ బెల్ మ్రోగింది. ఆ వెంటనే నలుగురయిదుగురు మోతుబరులు వినయ విధేయతల్తో నమస్కారాలు చేస్తూ లోనికి చొరబడ్డారు. కుశలప్రశ్నలు వేసి-ఆ తర్వాత వ్యవహారాలు చర్చించి వాళ్ళని డిస్పోజ్ చేస్తూవుండగానే మరొక బ్యాచీ వచ్చింది. అలా బ్యాచీల తర్వాత బ్యాచీల్ని వదిలించుకుని, కాస్త గాలి పీల్చుకుంటూండగా, మళ్ళీ 'వాళ్ళు' వచ్చారు.

'సార్! బయల్దేరదామా ? మళ్ళీ రేపు ఫంక్షన్‌కి అందుకోవాలి అన్నాడు వాళ్ళలో ఒక పెద్దమనిషి. అలాగేనన్నట్లు తలవూపాడు బోస్. వాళ్ళు విజయవాడ వరకూ ప్లేన్‌లో రిజర్వేషన్ చేస్తామన్నారు. అతనే వప్పుకోలేదు. వద్దన్నాడు.

'ప్లేన్ జర్నీ బోర్ కొట్టేసింది. ఈ కాస్తదూరం సరదాగా 'రులో వెడదాం' అని బోసు ప్రపోజు చేసేసరికి వాళ్ళు సంతోషంతో ంగీకరించి ఏ. సీ. ఇంపోర్టెడ్ కారు ఏర్పాటుచేసారు.

మిస్టర్ కే. ఎస్. ఎస్. సీ. బోస్ అసలుపేరు కొల్లి నేతాజీ ుభాస్ చంద్రబోస్. స్వగ్రామం విజయవాడకి దగ్గరే ఒక గ్రామం. ుతని తండ్రి కొల్లి వెంకట్రామయ్యగారికి కలిగిన నలుగురు కూతుళ్ళూ, ుయిదుగురు కొడుకులలోనూ బోస్ ఆఖరివాడు. ఆరడుగుల ఎత్తుగల ు భారీ విగ్రహాన్ని ఏ మిలిటరీ వాళ్ళో లేక ఆలిండియా సర్వీసు 'మీషన్ వాళ్ళో, కావాలంటే, కళ్ళకద్దుకుని టక్కున అపాయింట్ ుసుకునే అవకాశం వుంది. అదే జరిగితే, అతని ఈనాటి ఉజ్వల ుిస్థితికి చాలా అన్యాయం జరిగిపోయేది. అతను కేవలం ఒక ుఫీసర్‌గానే మిగిలిపోయేవాడు, అప్పుడు. ఈ వైభోగం, డబ్బూ, ుప్లూయన్సూ వుండేవేకాదు.

కేవలం అరవ్వాళ్ళకే కాదు తెలుగువాడికీ తెలివి తేటలు వుంటాయి-అని ఋజువు చేయటానికి మనం ఒక బోస్‌ను చూపెట్టుకో వచ్చు. ఇరవయి సంవత్సరాల క్రితం, తండ్రికి ఎదురు తిరిగి, తన వాటా తనుపంచుకుని తెగనమ్ముకుని, ఇవతలకి వచ్చి, చిన్న వ్యాపారం పెట్టుకున్నబోసు, అనతికాలంలోనే బెజవాడలో మరికొన్ని వ్యాపారా లలో చెయ్యి పెట్టి, మూడు పెద్ద పెద్ద బంగళాలూ, నాలుగు రైసు మిల్లులూ, రెండు సినిమాహాల్సూ కట్టించాడు. నాలుగు పెద్ద బట్టల దుకాణాలు పెట్టాడు. కొన్ని లక్షల రూపాయల షేర్లు కొన్నాడు, కంపెనీల్లో.

జీవితాంతం వున్నచోటునే అంటిపెట్టుకుని పడివుండే తెలుగు వాడెప్పుడూ పొరపాటున అయినా బాగుపడిన దాఖలాలు లేవని, బోసూ విన్నాడు. అంచాత, మకాంను ముందు హైదరాబాద్‌కీ ఆ తర్వాత బొంబాయికీ మార్చి, స్టేటస్‌కి తగినట్లుగా వ్యాపారాల్నీ మార్చుకుంటూ పెంచుకుంటూ పోయాడు. సమయం విలువని తెలిసి కష్టపడినవాడి సంపాదనకు ఢోకా వుండదని తెలుసుకున్నాడు. అతని ఉజ్వల భవిష్యత్తుని వూహించిన ఒక పెద్ద గుజరాతీ సేట్, కులమత ప్రాంతా లతో తనకు విశ్వాసం లేదని ప్రకటించి, తనఏకైకకుమార్తె నందినితో పాటు, తన అతిపెద్దదయిన బిజినెస్ కాంప్లెక్సుని కూడా బోస్ చేతిలో పెట్టి భార్యతోసహా వానప్రస్థానానికి వెళ్ళిపోయాడు, ఇక చాకిరీ చెయ్యటం తనవల్ల కాదని ప్రకటించినవాడయి.

కలిసొచ్చే పెళ్ళికి నడిచొచ్చే కొడుకుపుడతాడన్నట్లు, దేశంలో వున్న పెద్ద పెద్ద బిజినెస్ హౌస్‌లతో సంబంధాలతోపాటు, ఫారిన్ కంపెనీల్తో రిలేషన్స్ ఏర్పడి అతను పట్టింది బంగారమయింది. దేశం లోని పెద్ద పెద్ద ఫిలిం డిస్ట్రిబ్యూషన్ సర్క్యూట్లు అతని హస్తగత మయ్యాయి. ఫిలిం మాగ్నెట్‌లతోపాటు, సూపర్ ఫిలిమ్‌స్టార్స్‌కి అతను ఎంతో కావలసినవాడయ్యేడు. బోస్ లేకుండా ముఖ్యమయిన ఫిలిం ఫంక్షన్స్ జరగటం చాలా అరుదయింది. బోస్ దీ గ్రేట్ అంటే గొప్పవాళ్ళందరికీ అభిమానం.

బోస్‌కి నందినిద్వారా నలుగురబ్బాయిలూ, ముగ్గురమ్మాయిలూ పుట్టారు. ముగ్గురమ్మాయిల్నీ బొంబాయి, కలకత్తా, మద్రాసుల్లోని ముగ్గురు పెద్ద పారిశ్రామిక వేత్తల ముద్దుల కొడుకులకి ఇచ్చాడు. పెద్ద కొడుకులు ఇద్దరూ అమెరికాలోనూ, మూడోవాడు జర్మనీలోనూ, నాలుగోవాడు ఆస్ట్రేలియాలోనూ స్థిరపడిపోయారు. నందిని ఆరోగ్యం అంత మంచిదికాదు. తను ఎప్పుడూ ఏదో ఒక కంప్లయింటుతో బాధ పడ్తూ వుండేది. అందువలన ఆమెకు వున్న సమయం మొత్తం, డాక్ట ర్లతో, హాస్పిటల్స్‌తో, ఎయిల్‌మెంట్సుతోనే సరిపోయేది. తను దగ్గర వున్నా, లేకున్నా నందినికి ఏ విధమయిన లోటూ లేకుండా, తన స్థాయికి తగిన ఏర్పాట్లని పకడ్బందీగా చేసాడు బోస్.

తాము చేస్తున్న ఉద్యోగాల్ని వదిలిపెట్టి వచ్చిన అతని అన్నలు అయిదుగుర్నీ, బావలు నలుగుర్నీ వారివారి సంతానాన్నీ అందర్నీ తను నడుపుతూవున్న బిజినెస్‌లలో తలా ఒకవోటా పెట్టాడు. ముసలివారయి పండిపోయిన బోస్ తల్లిదండ్రులు మాత్రం ఆ వూరిని వదిలిపెట్టి రామని చెప్పి అక్కడే వుండిపోయారు. బోస్ అన్నలకీ, బావలకీ, వాళ్ళ పిల్లలకీ, ఆ పిల్లల పిల్లలకీ, అందరికీ బోసు మాట వేదవాక్కు. తామర తంపరగా పెరిగిన ఆ కుటుంబంలో ఎవరికి ఏ విధమయిన అవసరం ఏర్పడినా బోసుని సలహా అడగాల్సిందే. పర్స నల్‌గా సంప్రదించటం కుదరకపోతే, ఫోను మీదనో లేకపోతే టెలెక్స్ మీదనో ఆ సంప్రదింపులు సాగవలసిందే. ఆ కుటుంబంలో బోస్ స్థానం అంత వున్నతమయినది.

అది చాలదన్నట్లు వ్యాపారాలలో రకరకాల ప్రాబ్లమ్సు వస్తూ వుంటాయి. చేసేవాడికి, పనికి కొదవేమిటన్నట్లు రోజుకి ఇరవైనాలు గ్గంటలూ వున్నా సమయం ఏ మాత్రం చాలదు బోసుకు. అందువలన బొంబాయిలో నారిమన్ పాయింట్ స్కై-స్క్రేపర్‌లో ఆఫీసులో వున్నా, ప్రపంచంలో ఏమూల ఎక్కడ తిరుగుతూవున్నా, బోస్‌ని ఫోన్లూ, కేబుల్సూ, టెలిగ్రాంలూ, మనుషులూ, సమస్యలూ వదిలిపెట్టవు. సంవత్సరంలో మూడు వందల అరవయి ఐదు రోజులూ, రాకెట్‌లాగా

తిరుగుతూనే వుంటాడు. ఎదురయిన సమస్యల్ని తెలివితేటలనే కొత్త ఆటోమేటిక్ మెషిన్‌గన్‌తో గురిచూసి పేల్చి పరిష్కరిస్తూనూ వుంటాడు.

మెత్తగా రోడ్డుమీద దూసుకుపోతూవున్న ఏ. సీ. కార్లో కళ్లు మూసుకుని బ్యాక్ సీట్లోవాలి విశ్రాంతి తీసుకుంటూవున్న కే. ఎన్. ఎస్. సీ. బోస్ కి అలసట అన్పించింది. గతంలో అతనికి అనేకసార్లు అలా అన్పించింది గాని, ఆ అన్పించటాన్ని నిష్కర్షగా అవతలకి త్రోసి పారవేసాడు. కాని ఈసారి ఎందుకో గతకాలమె మేలువచ్చు కాలము కంటెన్ అన్న మాట అతన్ని పట్టుకుని వదల్టం లేదు. మనసు చాదస్తం మనసుది గదా! బొంబాయినుంచి బయల్దేరడానికి ముందు తన ఆంధ్రా ట్రిప్ సంగతి నందినితో చెప్పాడు బోసు.

'ఇప్పుడు అక్కడికి ఎందుకూ వెళ్ళటం? కాన్సిల్ చేసుకో రాదా?' అని హిందీలో అడిగింది నందిని.

'కాదులే' అమ్మా నాన్నలనీ ఒకసారి చూసివచ్చినట్టు వుంటుంది. వెళ్ళివస్తాలే' అని ఆమెకు నచ్చచెప్పాడు బోసు. నచ్చచెప్పటంలో అతను ఘనుడు. చివరికి నందిని ఆంగీకరించి - 'త్వరగా వచ్చేయండి' అని కోరగా అలాగే అని, ఆమెని నుదుటిమీద ముద్దుపెట్టుకుని వచ్చేసాడు బోసు. నందిని మంచి ఇల్లాలు. కాని పాపం జబ్బు మనిషి.

బెజవాడ దగ్గర కొందరు ధర్మాత్ములు కలిసి, ఒక పదెకరాల స్థలంలో ఒక కుష్ఠురోగుల ఆశ్రమాన్ని ఇటీవల ప్రారంభించారు. వాళ్ళకి బోసు గురించి తెలిసి అతన్ని విరాళ మడుగగా, పదిలక్షల రూపాయలు చెక్కు పంపించాడు బోసు. ఆ కృతజ్ఞతాభావం మన స్సుల్లో నింపుకుని, వాళ్లు ఆశ్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించవలసిందిగా బోసుని కోరారు. వద్దు నాకు కుదర్దు అని అతను ఎంత చెప్పినా వాళ్లు వినిపించుకోక పదే పదే ప్రార్థించి, ఉడుంపట్టు పట్టారు. అందువలన అతనికి సరేననక తప్పలేదు. తప్పించు కోవటం కుదరలేదు.

గతకాలమె మేలు వచ్చుకాలము కంటెన్! వాటీస్ దిస్? సిల్లీ !

అవునా ? కాదా ?

కాదా? అవునా? ఈ మధ్య 'ఇది' అతన్ని తరచుగా తొలుస్తున్నది. కృష్ణనీరు పారుతున్న పంటకాలవల్ని అంటుకుని పెరిగిన తాటిచెట్ల వరుసలమాటున, మామిడి తోపుల మధ్యన, ఆ చిన్న గ్రామం. ఆ గ్రామంలో మధ్యతరగతి కుటుంబం అది. పెద్దపులిలాగ గాండ్రించే తండ్రి వెంకట్రామయ్యగారు, సీనియర్స్‌మని ఆధిక్యత చూపే అన్నలు, వస్తూ,పోతూ పుట్టింటినుంచిఎప్పుడూ ఏదో అందుకుని పోవాలని ఆరాటపడే అక్కలు, డాంబికంగా అల్లుడి దర్జా వెలగబెట్టే జూసే బావలు, బంధువర్గం, ఎప్పుడూ కిటకిటలాడ్తూవుండేఇల్లు. గా వాటుకి సాగిన తన చిన్నతనం. స్నేహితులు. ఆటపాటలు. కాలవల్లో నీళ్ళలో బట్టలు విడిచేసి ఈతలు, పెద్దవాళ్ళ కళ్ళబడితే వీపుల పగలటాలు, స్నేహితుల్తో మామిడి తోటల్లో దొరబడి పిందెల రాల్చటం, కోతికొమ్మచ్చి ఆటలు, వినాయకచవితికి చెరువులో దూ. కలవ పువ్వులు తెంపుకురావటం, మునసబుగారి అమ్మాయి లలిత వయసు రాకపోయినా ఆ అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకోవాలను కుని కలలు గనటం, తాటికాయల సీజన్లో పొలాలవెంట నడుస్తూ ఎవరూ చూడటంలేదనుకుని, గొంతెత్తి పాటలు పాడటం, అ ఎవరైనా విని నవ్వితే సిగ్గుపడి పోవటం, పరీక్ష తప్పుతున్నాడనీ, చదువురాని మొద్దనీ నలుగురూ దెప్పిపొడవటం, ఎదురు తిరిగి అంటే బాదటం, ఏడ్చిపారిపోయి ఒకపూట ఎవరికీ కనబడకుండా దాక్కోవటం, గుడ్లురుముతూ బెత్తం ఆడించే లెక్కల మాస్టారు, శుభ్రమయిన గాలీ, వెల్తురూ, ఎండా! చీమలు, దోమలు, బురద, దుమ్ముధూళికూడా.

ఇవన్నీ గత కాలానికి సంబంధించినవి. కొన్ని దశాబ్దాల క్రితమే అయినా- నిన్నా మొన్నా జరిగినట్లు అన్పిస్తున్నవి. స్పష్టంగా ఇంకా కళ్ళల్లోనే నిలుస్తూ వున్నవి.

నిరంతరం ప్లేను ప్రయాణాలు, ఎయిర్కండిషన్డ్ హోటళ్లు, ఇంపోర్టెడ్ కార్లు, ఖరీదయిన భోజనం, విలువయిన సూటు, బూట్లు, గొప్ప గొప్ప బంగళాలు, గొప్ప మనుషుల్తో పరిచయాలు, వ్యాపారాలు- అరచేతిలో అన్నీవున్నా అనుభవించటానికి అరనిముషమన్నా తీరికలేని వ్యాపకాలు. విలాసంగా అనిపించే విరామం లేని నిత్య వ్యాపార వ్యవహారాలు, బిజినెస్‌లు. జీవితంలో ఉన్నతమయిన శిఖరాల్ని ఎక్కేడు బోసు. ఆ అవరోహణంలో ఎన్నో సమస్యల్ని ఎదుర్కొన్నాడు. ధైర్యంగా నిలబడి ఆ సమస్యల్ని పరిష్కరించాడు. ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని మెట్టుమెట్టుగా పైకి పైపైకి వెళ్ళాడు. శ్రమైకజీవిగా కొన్ని దశాబ్దాలపాటు విరామ మెరుగని పరిశ్రమ చేయటంవల్లనే ఈనాడు ఈస్థితికి చేరుకొన్నాడు. అయినా-ఉజ్వలంగా వెలిగిపోతూవున్న ఈ ప్రయోజకత్వం నీడలోనే స్పష్టాస్పష్టంగా — ఏదో వెలితి.

ఎక్కడో ఏదో వుంది.

అది ఏమిటి? నిర్వేదం! స్పష్టతలేని ఒక గాప్! కారణం అంతుబట్టదు.

గతకాలమె మేలు వచ్చుకాలము కంటెన్! ఈ మనస్సు ఒక మొండి కోతి !

వాట్ ? వై దిస్ సేయింగ్ ఈజ్ హంటింగ్ మీ ?!

వాటీజ్ దిస్ ? అండ్ హౌ ?...! అతిప్రయత్నంమీద ఆ లోచనని విదిలించుకుని, కళ్ళు తెరిచి ఆవులించి వళ్ళు విరుచు న్నాడు, బోసు యథాలాపంగా.

కలుక్కుమంది — ఎక్కడో వీపుమీద !

వెన్నులో ఏదో కలుక్కుమని అంది. బాధ, అయ్యో ! బాధ.

'అబ్బా!' మూలిగాడు బాధగా, బోసు. అప్పుడు కారు బెజవాడ ధుల్లో పరుగెడుతోంది, హంసలాగా.

'ఏంటిసార్ ! ఏమయిందీ ?' ఆదుర్దాగా అడిగాడు ఒకాయన, నుదిరిగి.

'ఏం లేదు. మంచి డాక్టరుంటే చూడాలి ఒకసారి. స్మాల్ బిబుల్' అన్నాడు బోస్.

'అలాగే సార్.'

హోటల్ రూంలో సోఫాకి అనుకుని కూర్చున్న బోస్ని రీక్షించి, ఆప్యాయంగా చిరునవ్వులు చిందిస్తూ డాక్టర్ అన్నాడు.

'మరేం లేదుసార్, జస్ట్ ఎగ్జర్షన్. ఆదే సర్దుకుంటుంది;ఇంజక్షన్ స్తాను' అని ఇంజక్షన్ ఇచ్చి అయిదు నిముషాలపాటు జాగ్రత్తలు ప్పాడు.

గట్టినేలమీద పడక, సాత్వికాహారం, వీలయినంత ఎక్కువగా శ్రాంతి తీసుకోవటం, మనస్సు వర్రీగాకుండా చూసుకోవటం, తిండి గ్గించటం, వగైరా..... వగైరా.....

'థాంక్యూ, డాక్.' అక్కడ్తో అతన్ని వదిలిపెట్టి, ఫీజు చ్చుకుని డాక్టర్ వెళ్ళిపోయాడు. బోసు నిట్టూర్చాడు. ఆశ్రమం ారంభోత్సవం ఘనంగా జరిగింది. అప్పుడు మాట్లాడిన నలుగురూ, ోసుయొక్క గొప్పతనాన్నీ, అతని వ్యాపారకుశలతనీ, అతని దయా ర్మ గుణాన్నీ, అతని దానశీలతనీ వేనోళ్ళ పొగిడారు. అందుకు ంతో సంతోషించి, ఆ ఆశ్రమానికి మరో అయిదు లక్షలు విరాళం కటించాడు, బోసు ఉదారంగా. చప్పట్లు మ్రోగాయి.

వాళ్ళని వదిలించుకుని, ఒంటరిగా, కారెక్కి ఆ వూరివయిపు యాణం సాగించాడు బోసు. దారిలో బాగా వర్షం పడింది. కారు ంతెన దగ్గర ఆగింది. అక్కడినుంచి మట్టిరోడ్డు. కారుని అక్కడే పెట్టుకోమని డ్రయివర్కి చెప్పి బూట్లు విప్పేసి, బురదలోనే నడక సాగించాడు బోసు. కష్టంగా వుంది. అలవాటు తప్పిపోయి చాలా ఏళ్ళయింది.

చీకటి పడ్తూవుంది. వూరి బయట మామిడితోట. తోట మధ్యలోనే చిన్న పెంకుటిల్లు. వరండాలో బుడ్డిలాంతరు వెలుగుతూ వుంది. దీపం ప్రక్కన వాల్చిన నులక మంచంమీద ఎముకలే మిగిలిన, మిగల ముగ్గిన పండులలాగా, ఇద్దరు వృద్ధ దంపతులు ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు. తను పుట్టి పెరిగిన ఇల్లు అదే! అప్పటికీ ఇప్పటికీ అది అట్లాగే వుంది. చీకట్లో అటువైపే నడిచివస్తున్న ఆకారాన్ని చూసి పనిమనిషి పలకరించాడు.

'ఎవరూ ? ఎవరండీ బాబూ ?'

'నేనే.' అన్నాడు బోసు.

'నేనే నంటే ?! పేరు లేదా? ఎవరివయ్యా నువ్వు? ఎందుకు అట్లా లోపలికి వస్తున్నావు? నీకు ఏం కావాలి?' అని అరుస్తున్నాడు, పనిమనిషి నూతిదగ్గరనుంచి.

బాగా దగ్గరకి వచ్చిన బోసుని గమనించి ముసలాళ్లు కబుర్లు ఆపేశారు. అనుమానంగా చూశారు. 'అమ్మా' నోరారా పిలిచాడు బోసు. ఆమె అతని కన్నతల్లి. ఆయన అతనితండ్రి.

'ఎవరు బాబూ నువ్వు?' ముసలాయన అడిగాడు. గుర్తుపట్టలా

'నాన్నా ! నేను నాన్నగారూ !'

'ఎవరూ ? సరిగా వినపడిచావదు బాబూ ! మాకు కనపడదు కూడా. ఎవరు నువ్వు ? నీకు ఏం కావాలి ?' వెంకట్రామయ్యగారు అడిగారు.

బోసుని పనిమనిషి గుర్తించాడు, చివరికి.

'చినబాబూ ! మీరా !'

'అవును. నేనే వెంకయ్యా. బావున్నావా?'

'ఆం ! రాండి...రాండి. కాళ్లు కడుక్కోండి,బాబూ' సంభ్రమంగా మర్యాదలు చేసాడు.

బోసు వచ్చాడని తెలిసి ముసలాళ్లు ఉబ్బితబ్బిబ్బయ్యారు. కొడుకుని పట్టుకుని కుశలప్రశ్నల వర్షం కురిపించారు: బిడ్డలు అందరూ రెక్కలు కట్టుకుని ఎగిరిపోగా, తాము వంటరితనంతో మిగిలి

పోయాపని విచారించారు. అందర్నీ పేరు పేరునా అడిగి, కుశలం తెలుసుకున్నారు. మంచీ చెడ్డా అడిగారు. ఆప్యాయతని ద్రిమ్మరించారు.

అలానే ఆ ప్రక్కనే ఈతాకుల చాపమీద నడుం వాల్చి, వాళ్ళ ప్రశ్నలన్నిటికీ ఎంతో ఓపిగ్గా సమాధానాలు చెప్పాడు, బోసు. ఆ తర్వాత తమ వూరిని గురించీ, వూళ్ళో మనుషుల్ని గురించీ వాళ్ళ వాళ్ళ యోగక్షేమాలగురించీ, 'వాళ్ళని' తరిచి తరిచి అడిగి తెలుసుకొన్నాడు. వంటమనిషి అప్పటికప్పుడు వండితెచ్చిన ఆవకాయా, అన్నం, ఘుమ ఘుమలాడే నెయ్యి, గడ్డ పెరుగులతో భోజనం తృప్తిగా ముగించాడు.

అర్ధరాత్రయ్యింది. కబుర్లు పూర్తయ్యేసరికి. బోస్ మనసుకి కొంత రిలీఫ్ అన్పించింది. మరి ఇక టయింలేదు. బోసు లేచాడు. అమ్మనీ, నాన్ననీ జాగ్రత్తగా చూసుకొమ్మని వెంకయ్యకి హెచ్చరికలు చేసాడు.

'అమ్మా ! నాన్నా ! నేను వెళ్ళి వస్తానే.' అన్నాడు. ముసలాళ్ళు కలవర పడ్డారు.

'ఏమిట్రా బాబూ ? వెళ్ళటమేమిట్రా ? ఎక్కడికి వెళ్తావ్ అర్ధరాత్రి పూటా?!'

'నేను వెళ్ళాల్సిన దూరం చాలా వుందమ్మా. ఇంకా ఆరం లోనే వున్నాను.' నవ్వాడు బోసు. 'అదేమిటి నాయనా ?!' ముసలవ ఆదుర్దా ప్రకటించింది. 'అవునదేమిట్రా?' అన్నాడు ముసలాయ 'నాకు ఇంతకాలం నా గమ్యం ఏమిటో తెలియక పిచ్చిగా అలస ఎరుగని పరుగులు ఎన్నో దీసాను నాన్నా ! ఇప్పుడు నన్ను గురిం నేను తెల్సుకోవాల్సిన అవసరం నాకు తెలిసివస్తోంది. ఈ ఇంజన పాతబడింది. ఇక ఎంతకాలమో ఈ స్పీడుతో పరుగులెత్తలేదు. అం వలన నేను మళ్ళీ ఆలోచించుకుని నా జీవితానికి కొత్తబాటను వెతుక్క వాలనుకుంటున్నాను. నేను అతి త్వరలోనే మళ్ళీ వచ్చి మిమ్మల్నిద్దరీ కలుస్తాను. నాన్నా, అమ్మ జాగ్రత్త. వస్తాను.' కన్నీళ్ళతో, మట్టిదా ఎక్కి బోసు బురదలో అడుగులు వేసాడు. అతని వీపు మళ్ళీ కలుక మంది. గట్టిగా అక్కడ చేతుల్తో నొక్కిపట్టుకుని ముందుకి సాగాడ

కే. ఎన్. ఎస్ సీ. బోసు.

# చీకట్లో నీడలు

## వనమాలి

నేను కోర్కెల్ని చంపుకోలేదు
అవి తీరలేదు కూడా.
చాలా కాలం
భయంకరమైన రెక్కలు విప్పి
నా తలమీద సుళ్ళు తిరిగాయి.
క్రమేపి క్షీణించి
నల్లచీమల బారులా
దిగంతం అవతలికి
నడిచి పోయాయి.........
ఇప్పుడు సూర్యాస్తమయం తర్వాత
నరుగుడు చెట్టులా అస్పష్టంగా ఉన్నాను.
దేన్నీ ప్రేమించలేను, ఎవరి ప్రేమ ఆశించలేను.
చెట్లనీడల్లో స్నేహితుల బృందం
శీతల జలాశ్రయంలా కనబడటం లేదు
నిశ్శబ్దంలో వెంటనడిచే మిత్రుడు
నిర్జీవమైన చేతికర్రలా నాతో అడుగులేస్తాడు
ఈ దేశస్థుల ఆక్రోశ వాక్యాల్ని మోస్తున్న
వీధుల వెంబడి గోడల్లా
ప్రేమించలేని ద్వేషించలేని
ఒక జీవితాన్ని నేను మోస్తున్నాను
నా రోజులు ఏ గమ్యం వైపుకీ
మాయమవడం లేదు
ఎవర జీవితానికి గమ్యంగా
అవక పోవడంలోనే ఉంది
నా బాధ్యత.